నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
బుధవారం | 16 అక్టోబరు 2024 పేజీలు 8

# బాధితురాలికి న్యాయం చేస్తాం

- భరోసా కల్పించిన కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్

**పెద్దకడుబూరు, మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండలం, కల్లు కుంట గ్రామం లో గోవిందమ్మ పై జరిగిన దాడి సంఘటన విషయం పై జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ మంగళవారం కల్లుకుంట గ్రామంను సందర్శించారు. కల్లుకుంట గ్రామంలోని గోవిందమ్మ ఇంటికి వెళ్ళి గోవిందమ్మను పరామర్శించారు. నేర సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. బాధితురాలైన గోవిందమ్మకు న్యాయం చేస్తామన్నారు. నిందితుల పై

మిగతా 2లో



బాధితులతో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ. బిందుమాధవ్

**హొళగుంద,మేజర్న్యూస్:** గొరవయ్యల డమరుకల నాదంకు దేవరగట్టు కొండ ప్రాంతం మారుమ్రోగింది. హొళగుంద మండలం నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట గ్రామాల పరధిలోని దేవరగట్టు విజయదశమి ఉత్సవాల భాగంగా మంగళవారం గొరవయ్యల ఆట పాటలు హోరెత్తాయి. ఉదయాన్నే వందల సంఖ్యలో గొరవయ్యలు దేవర గట్టు కింద ఉన్న సింహాసన కట్టకు చేరుకుని చేతిలో డమరుకలను వాయిస్తూ..,నోటిలో పిల్లగ్రోవిని ఉదుతూ నృత్యాలు చేశారు. కొంతమంది గొరవయ్యలు త్రిశూలను పట్టుకుని దేవుని పేరిట ఖడ్గం చేప్పారు. మరి కొంతమంది గొరవయ్యలు చాటిలతో కోడుతూ భక్తులను పరుగులు తీయించారు.

మిగతా 2లో

- గొరవయ్యల హోరు..ఆకట్టుకున్న నృత్యాలు
- మోరయించిన ఇనుప గొలుసు..జాతరలో పోటెత్తిన భక్తజనం

## ఢమరుకాల నాదంతో
# మారుమ్రోగిన దేవరగట్టు







గొరవయ్యల ఆటపాటలు

కొండ ఎక్కుతున్న భక్తజనం

- నగరంలో హంద్రీ, తుంగభద్ర నదీ పరీవాహక ప్రాంతాల పరిశీలన
- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో అన్ని విధాలా ముందస్తు చర్యలతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరంలోని జొహరాపురం బ్రిడ్జి మీదుగా ప్రవహిస్తున్న హంద్రీ నదిని, అనంతరం పాతబస్తీలోని రాఘవేంద్ర స్వామి మఠం వెనుక ఉన్న తుంగభద్ర నదీ పరీవాహక ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ముందుగా జొహరాపురం బ్రిడ్జి మీదుగా ప్రవహిస్తున్న హంద్రీ నదీ ప్రవాహాన్ని పరిశీలించారు. ఒకవేళ భారీవర్షాలు వస్తే ఎన్ని క్యూసెక్కుల మేర నీరు వచ్చే అవకాశం ఉంటుంది, ఏఏ ప్రాంతాలు ప్రభావితం అవుతాయి అన్న వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. 5లక్షల క్యూసెక్కుల నీరు వస్తే కొన్ని ప్రాంతాలు ముంపుకు గురయ్యే అవకాశం ఉందని, ప్రస్తుతం 60 వేల క్యూసెక్కులు మాత్రమే ఉందని అధికారులు తెలిపారు. మ్యాపు ద్వారా ముంపుకు గురయ్యే అవకాశం ఉన్న ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం జిల్లాలో అల్పపీడనం

మిగతా 2లో

## ముందస్తు చర్యలతో
# సిద్ధంగా ఉండాలి



తుంగభద్ర నదీ పరివాహక ప్రాంతాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

## పల్లె పండుగతో
# గ్రామ స్వరాజ్యం సాధ్యం

- గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- న్యాయ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న న్యాయశాఖ మంత్రి ఫరూక్

# బడిలో బండ చాకిరి

పలకా, బలపం... పుస్తకం పెన్ను పట్టాల్సిన ఆ చిట్టి చేతులు పలుగు, పారా పట్టుకున్నాయి. అక్షరాలు దిద్దాల్సిన ఆ చిన్నారుల చేతులు గరక, గడ్డిని కొస్తున్నాయి. చదువు చెప్పాల్సిన మాస్టర్లు పిల్లలను కూలీలుగా మార్చి పనులు చేయిస్తున్నారు. ఆదోని పట్టణం సెయింట్ అంథోని పాఠశాల ఆవరణంలో బడి పిల్లలు చేస్తున్న బండ చాకిరి దృశ్యం చూపరులను ఆశ్చర్య పరుస్తున్న వైనంపై సూర్య ప్రత్యేక కథనం.

- పిల్లలతో పనులు చేయిస్తున్న మాస్టర్లు



విద్యార్థులతో పని చేయిస్తున్న దృశ్యం




విద్యార్థులు చదువుతున్న సెయింట్ అంథోని పాఠశాల

# పల్లె పండుగతో గ్రామ స్వరాజ్యం సాధ్యం


పల్లె పండుగను ప్రారంభిస్తున్న మంత్రి ఫరూక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో భాగంగా గోస్పాడు మండలం ఎస్.నాగులవరం గ్రామంలో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి పనులను మంత్రి ఫరూక్ శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా నాగులవరం గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.10లక్షలతో రోడ్లు నిర్మాణానికి న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ భూమి పూజ చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని పల్లె పండగ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రగతి పరుగులు తీస్తుందని గ్రామాల్లో ప్రజల మౌళిక వసతుల కోసం ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎప్పటికప్పుడు సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారానికి కృషి చేయడమే జరుగుతుందన్నారు. గ్రామాల అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలకే రూ.4,500కోట్ల నిధులతో 30వేల పనులకు శ్రీకారం చుట్టిందని ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ దశలవారిగా నెరవేరుస్తామని మహిళలకు దీపావళికి ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ, టీడీపీ గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్‌రెడ్డి, టీడీపీ నంద్యాల మండల కన్వీనర్ విశ్వనాథ్‌రెడ్డి, నరేంద్రరెడ్డి, సుధాకర్, నాగేశ్వర్‌రెడ్డి, మహానందిరెడ్డి,న్యాయవాది బాబురావు, చాబోలు ఇలియాస్, గుర్రప్ప, తదితరులు పాల్గొన్నారు.

# ఢమరుకాల నాదంతో మారుమ్రోగిన దేవరగట్టు

(మొదటి పేజి తరువాయి)


స్వామి విగ్రహాలు,పల్లకిని ఊరేగిస్తున్న భక్తులు

చేస్తున్న ఆటపాటలు,నృత్యాలు ఎంతోగాను అలరించాయి. పాలుపెరుగు కలిపిన ప్రశాదాన్ని భక్తులకు పంచారు.మిఠాయిలను భక్తులు గొరవయ్యలకు తినిపించారు.హాలహర్వి మండలం బల్లూరు గ్రామానికి చెందిన గొరవయ్య గాదిలింగ సింహాసన కట్టకు కట్టిన ఇనుప గొలుసును త్రెంచాడు.ఈ సారీ గొలుసు మోరాయించడంతో 50 జటికలకు గొలుసును త్రెంచి భక్తులను ఆశ్వ ర్యానికి గురి చేశాడు. అనంతరం కొలాటలు, సాంస్కృక కార్యక్రమా లు, దేవదాసీల క్రిడోత్సవాలు, వసంతోత్సవం కంకణ విసర్జన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. భక్తులు అధిక సంఖ్యలో హజరైయ్యారు. దేవరగట్టులో భక్తుల సందడి నెలకొంది. జాతరలో భక్తులు తినుబండరాలు, కుంకమ, పసుపు,చిన్న పిల్లలకు వస్తువు లను కొనుగోలు చేస్తుండడంతో సందడి సందడిగా మారింది.


ఇనుప గొలుసును త్రెంచుతున్న గొరవయ్య గాదిలింగ

ఉత్సవాలకు భక్తులు ఆటోల్లో,ట్రాక్టర్,ఇతర వాహనాలలో రావడంతో ట్రాఫిక్ అంతరాయం కలిగింది.ఉత్సవాల్లో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలూరు సిఐ శ్రీనివాస్‌నాయక్,ఎస్ఐ బాలనరసింహులు,పోలీసు సిబ్బంది బంధోబస్తును నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి సభ్యులు,నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట గ్రామస్తులు పాల్గొన్నారు.

# జీడీపీకి ఎల్లెల్సీ నీరు మళ్లింపు

-25 రోజులుగా రోజుకు 50 క్యూసెక్కుల ప్రకారం ఎల్లెల్సీ నీరు జీడీపీకి మళ్లింపు


గాజులదిన్నె ప్రాజెక్టుకు చేరిన వరద నీరు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గాజులదిన్నె ప్రాజెక్టుకు ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా జీడీపీకి వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో గాజులు దిన్ని ప్రాజెక్ట్ వరద నీటితో కళకళలాడుతుంది. అలాగే ఎల్లెల్సీ నుంచి కూడా అధికారులు ఎస్కెప్ చానల్ నుంచి నీటిని జీడీపీకి మళ్లిస్తున్నారు దీనికి తోడు ఆడపదడప కురుస్తున్న వర్షాల కారణంగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో నీటి మట్టం రోజురోజుకు పెరుగుతుంది. మంగళవారం జీడీపీలో 375.30 మీటర్ల నీరు ఉన్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలుపుతున్నారు. ప్రాజెక్టు లో ప్రస్తుతం 2.2 టీఎంసీ నీరు నిలువు ఉంది. అయితే ప్రాజెక్టు నీటి నిలువ సామర్థ్యం 4.5 టీఎంసీలని అధికారులు తెలుపుతున్నారు ప్రాజెక్టు ఎగువ ప్రాంతాలైన దేవనకొండ, ఆస్పరి, పత్తికొండ, మదికేర, తుగ్గలి ప్రాంతాల్లో తుఫాను ప్రభావంతో వర్షాలు కురిసి ప్రాజెక్టుకు వరదనీరు చేరుతుంది. అలాగే ఎల్లెల్సీ నుంచి గత 25 రోజులుగా రోజుకు 50 క్యూసెక్కుల నీటిని ఎల్లెల్సీ అధికారులు జీడిపీలో నిలువ చేస్తూ ఉన్నారు. వచ్చేరబీ సీజన్లో జీడీపీ ఆయకట్టు రైతులకు సాగు నీరు సమృద్ధి గా ఉంటుందని ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ఇంటి నుండి పారిపోయిన విద్యార్థిని పట్టుకున్న పోలీసులు

తల్లిదండ్రులకు అప్పగించి సీఐ

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ఇంటి నుంచి పారిపోయిన 45 రోజుల తరువాత పట్టుబడ్డ ఇంటర్ విద్యార్థి అనిల్ కుమార్‌ను మంగళవారం గోనెగండ్లలోని తన తల్లిదండ్రులకు అప్పగించినట్లు సీఐ గంగాధర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు గోనెగండ్లకు చెందిన పూజారి పద్మవతి, వెంకటేశ్వర్ల కుమారుడు అనిల్ కుమార్ ఎమ్మిగనూరులో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. అయితే చదువు సక్రమంగా చదవక పోవడంతో తల్లిదండ్రిలు అనిల్ కుమార్ మందలించారు. దీంతో కోపంతో అనిల్ కుమార్ గతనెల 1వ తేదిన తన స్నేహితుని ఇంటికి పోయి వస్తానని చెప్పి పారిపోయాడు. గత నెల 4వ తేదిన విద్యార్థి తల్లిదండ్రులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సీఐ గంగాధర్ పిల్లవాడి ఆచూకి తెలుసకునేందుకుగాను ఏ ఎస్ ఐ వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ తో ప్రత్యేక టీమ్ ను ఏర్పాటు చేశారు. వారు అని ప్రాంతాలలో విచారణ జరిపి చివరకు నందికొట్కూర్‌లో డైమండ్ బిర్యాణి హెూటల్‌లో పనిచేస్తున్నాడని తెలుసుకొని అక్కడికి వెళ్లి అనిల్ కుమార్ తీసుకువచ్చి మంగళవారం తల్లిదండ్రులకు అప్పగించారు. పిల్లవాడు చిక్కడంతో పోలీసులకు పిల్లవాడి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.




# బడిలో బండ చాకిరి

**ఆదోని మేజర్ న్యూస్ :**

పిల్లలతో పనులు చేయించడం నేరం. ఇందుకోసం ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలను రూపొందించాయి. బాల కార్మిక వ్యవస్థను అమలులోకి తె చ్చాయి. ఎక్కడైనా వీటిని దిక్కరించి పిల్లలతో పనులు చేయిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయి. కేసులు నమోదు చేయబడుతాయి. అయితే ఆదోని పట్టణంలోని సెయింట్ అంథోని పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు చేస్తున్న పనులు అందరిని ఆశ్చర్య పరుస్తున్నాయి. ఈ ఒక్కరోజే కాదు ప్రతి రోజు ఏదో ఒక తరగతి విద్యార్థులతో ఇలా మాస్టర్లు పనులు చేయిస్తూనే ఉంటారు. విద్యార్థులు చెప్పకనే చెప్పారు. ఒకవేళ మేము పనులు చేయమని చెబితే తమకు హాజరు వేయరని విద్యార్థులు వాపోతున్నారు. మాస్టర్లు చెప్పిన పనులు చేయలేక, తల్లిదండ్రులకు ఈ విషయం చెప్పుకోలేక, కూలీల వలే రోజూ పనులు చేయలేక విద్యార్థులు లోలోపల కుమిలిపోతున్నారు.

**పనులు చేయించిన మాట వాస్తవమే.. హెచ్ఎం :** తమ పాఠశాల పిల్లలతో పనులు చేయించిన మాట వాస్తవమేనని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవయ్య చేబుతున్నారు. దసరా సెలవుల్లో పిల్లలు ఎవరూ పాఠశాలలో లేకపోవడంతో మైదానంతోపాటు వంటగది చుట్టు బాగా గడ్డి పెరిగిపోయిందని, వాటిని శుభ్రం చేయించడంలోభాగంగా, పిల్లలతో పనులు చేయిస్తున్నామని ఆయన తెలిపారు. పిల్లలతో పనులు చేయించరాదు, పిల్లలను బాల కార్మికులుగా మార్చరాదని నీతి మాటలు చెప్పాల్సిన అయ్యవారులే ఇలా మేస్త్రీలుగా మారి కూలీలు చేయాల్సిన పనిని బడి పిల్లలతో బండ చాకిరి చేయించడం ఎంతవరకు సమంజసమని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు విమర్శిస్తున్నారు.

# ముందస్తు చర్యలతో సిద్ధంగా ఉండాలి

(మొదటి పేజి తరువాయి)



ప్రభావం అంతగా లేదని, అయినప్పటికీ అధికారులు అప్రమత్తంగా ఉండి, పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ ఇరిగేషన్, మున్సిపల్ కమీషనర్, కర్నూలు ఆర్డీఓలను ఆదేశించారు. హంద్రీ నదీ చుట్టూ ఉన్న జంగిల్ క్లియరెన్స్ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ అంశంపై చర్చించేందుకు ఇరిగేషన్, మున్సిపల్ కమీషనర్, కర్నూలు ఆర్డీఓలతో సమావేశం ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పాతబస్తీలోని రాఘవేంద్ర స్వామి మఠం వెనుక ఉన్న తుంగభద్ర నదీ పరీవాహక ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట కర్నూలు మున్సిపల్ కమీషనర్ ఎస్.రవీంద్ర బాబు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కర్నూలు అర్బన్ తహసీల్దార్ వెంకట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బాధితురాలికి న్యాయం చేస్తాం

(మొదటి పేజి తరువాయి)

చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.దర్యాప్తును నిష్పక్షపాతంగా చేస్తామన్నారు. గోవిందమ్మ కు భద్రత కల్పిస్తామన్నారు. బాధితురాలికి న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ భరోసా కల్పించారు. ఈ దాడి కేసులో పాల్గొన్న కొంతమంది ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఇంకా కొంతమంది ముద్దాయిలను గుర్తించే పని లో ఉన్నామన్నారు. కల్లుకుంట్ల గ్రామంలో 24 X 7 పోలీస్ పికెట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకుంటామన్నారు. కల్లుగుంట గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణ గట్టి చర్యలు తీసుకోవాలని ఎమ్మిగనూరు డిఎస్పీకి, పెద్ద కడుబూరు పోలీసు అధికారులను ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు ఎమ్మిగనూరు డిఎస్పీ ఉపేంద్రబాబు, స్పెషల్ బ్రాంచ్ సిఐ ప్రసాద్, కోసిగి సిఐ మంజునాథ్, ఎమ్మిగనూరు రూరల్ సిఐ విక్రమసింహా, ఆదోని రూరల్ సిఐ నల్లప్ప, పెద్దకడుబూరు ఎస్సై నిరంజన్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై వేణుగోపాల రాజు ఉన్నారు.

# గ్రామాల అభివృద్ధికే పల్లె పండుగ

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** గ్రామాలను అభివృద్ధి బాట పట్టించడానికే పల్లె పండుగ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మంజులవాణి అన్నారు. మంగళవారం మండలం లోని శెట్టివీడు, గౌడెగనూరు, కొత్తపల్లె,వనిపెంట గ్రామాల్లో రూ 49లక్షల ఉపాధి నిధులతో చేపట్టనున్న సిమెంటు రోడ్లు,డ్రైనేజ్ నిర్మాణపనులను సర్పంచ్‌లు లక్ష్మీదేవి,సంజీవరాయుడు, ఎంపీడీఓ లుప్రారంభించారు.కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి తాహీర్‌హుసేన్,ఏపిఓ నిర్మల,టిడిపి నాయకులు నరసింహారెడ్డి,శేఖర్‌రెడ్డి, సూర్యనారాయణ,ప్రమోద్,పెద్ద ఈశ్వర రెడ్డి, సురేష్ కుమార్‌రెడ్డి,పెద్దపుల్లారెడ్డి,శివారెడ్డి,విక్రం,జున్ను నర్సిరెడ్డి, గోపాల్,బాలనరసింహుడు, బాబునాయుడు, సుబ్బ నరసింహుడు,పాములేటి,పంచాయితీ కారదర్శులు ఆదినారాయణ, రాజశేఖర్,ఫైరోజ్,విఆర్‌ఓలు వెంకట్రాంరెడ్డి ప్రసాదు సచివాలయాల సిబ్బంది,ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలి

## – మెడికల్ కళాశాల విద్యార్థులకు అవగాహన


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తును ఏర్పరుచ్చుకోవాలని నంద్యాల త్రీటౌన్ సీఐ సూర్యమౌళి, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జయ రాములు, నంద్యాల న్యాయవాది బార్ అసోసియేషన్ అధ్యక్షులు దుర్గాప్రసాద్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ జయమ్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు ర్యాగింగ్, సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సీఐలు సూర్యమౌళి, జయరాములు మాట్లాడుతూ విద్యాసంస్థల్లో ర్యాగింగ్ నిషేధించారని ర్యాగింగ్ ద్వారా విద్యార్థుల జీవితాలు నాశనం కావడమే కాకుండా తల్లిదండ్రులు పెంచుకున్న నమ్మకం, వారి ఆశలు అడియాశలు అవుతాయన్నారు. అలాగే ర్యాగింగ్‌కు పాల్పడినట్లు రుజువైతే సంబంధిత విద్యాసంస్థ నుంచి బహిష్కరించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు రావాల్సిన ప్రభుత్వ ఉపకార వేతనాలు, ఫెలోషిప్‌లు నిలిపివేస్తారన్నారు. అలాగే సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సైబర్ కేటుగాళ్లు వివిధ రకాల లింకులతో, మెసేజ్‌లతో మోసం చేస్తున్నారని అన్నారు. సైబర్ నేరగాళ్ళకు చెక్‌పెట్టేందుకు 1930కు డయల్ చేయాలన్నారు.

# 100 కుటుంబాలు వైసీపీ నుండి బిజెపిలో చేరిక


బిజెపి కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

**ఆదోని, మేజర్ న్యూస్ :** ఆదోని పట్టణంలోని 22వ వార్డు లేబర్ కాలనీ, గడ్డమీద వీధికి చెందిన 100 కుటుంబాలు 35వ వార్డు అమరావతి నగర్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి చేతులమీదుగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంగళవారం కౌన్సిలర్ మాట్లాడుతూ, ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థన్న పట్టణాభివృద్ధి కోసం రోజుకు 15గంటలు పనిచేస్తూ, నిరంతరం ప్రజాసమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని, ఆయన చేసే అభివృద్ధికి ఆకర్షితులై స్వచ్చందంగా వైసీపీని వీడి బిజెపిలో చేరుతున్నారు. బిజెపి పార్టీ అభివృద్ధికి నిరంతరం చేరికలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యంకప్ప, నాగరాజు, నరసప్ప, అయ్యప్ప, ఉరుకుందప్ప, తదితరులు పాల్గొన్నారు.

# సి.ఐ, ఎస్.ఐలను కలిసిన ఈ.ఒ


బొకె అందజేస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** గ్రామ పంచాయితీ ఈ.ఒగా బాధ్యతలు చేపట్టిన బి. సతీష్ కుమార్ రెడ్డి మంగళవారంనాడు బనగానపల్లె టౌన్ సి.ఐ క్రిష్ణయ్య మరియు ఎస్.ఐ దుగ్గిరెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి బొకె అందజేశారు.

# ఘనంగా దస్తగిరిస్వామి దర్గా ఉరుసు

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ః** బనగానపల్లె పట్టణంలోని పెట్రోల్ బంకు సమీపంలో ఉన్న హజరత్ రబ్బాని గౌసె సందాని యా మొహిద్దీన్ బేగ్ సయ్యద్ అబ్దుల్ ఖాదిర్ జిలాని ర.జి హుతాల ఉరుసు ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో ముస్లీం సోదరులు హాజరై దస్తగిరి స్వామి దర్గా నందు ప్రత్యేక ఫాతేహాలను నిర్వహించారు. ఈ ఉరుసుకు రాష్ట్ర నలుమూలల నుండి వందలాది మంది భక్తులు రావడం జరిగింది. అలాగే ప్రతి సంవత్సరంలాగా దర్గా ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ముఫ్తి సయ్యద్ అబ్దుల్ హుసేన్ ఖాద్రీ తెలిపారు.

# పల్లె పండుగతో గ్రామాల అభివృద్ధి

## – టీడీపీ నాయకులు రఘునాథ్‌రెడ్డి


సీసీ రోడ్లకు భూమి పూజ చేస్తున్న టీడీపీ నాయకులు, అధికారులు

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పల్లె పండుగ గ్రామాలు అభివృద్ధికి మహార్థశగా మారిందని టీడీపీ నాయకులు రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మంత్రాలయం మండల పరిధిలోని బుధూరు, తిమ్మాపురం, వగరూరు గ్రామాల్లో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు నిర్వహించారు. ముందుగా ఆయనకు గ్రామాల్లో ఘనస్వాగతం పలికారు. అనంతరం బుధూరు గ్రామంలో రూ.10లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డుకు, తిమ్మాపురంలో రూ.5లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు, వగరూరులో రూ.10లక్షలతో సీసీరోడ్డుకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైసీపీ పాలనలో గ్రామాలు కుంటుపడ్డాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే అభివృద్ధి పనులు చేపడతామన్నారు. ప్రజా సమస్యలు తమ దృష్టికి తీసుకొస్తే టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి సహాకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. బుధూరు గ్రామంలో ఎస్సీ కాలనీలో ఉన్న పాఠశాలలో తాగునీటి సమస్య ఉందని పరిష్కరించాలని ప్రధానోపాధ్యాయులు నాగభూషణం రఘునాథ్‌రెడ్డి దృష్టికి తీసుకురావడంతో పాఠశాలలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ లక్ష్మయ్య, రాముడు, లక్ష్మీకాంత్, బోగేష్, భూషణం, గోపాల్, పవన్ కుమార్‌రెడ్డి, సర్పంచులు లింగారెడ్డి, నాగరాజు, వీరారెడ్డి, ఎంపిడిఓ శోభారాణి, పంచాయతీరాజ్ ఎఈ మల్లయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈ వెంకటరాముడు, ఏపిఓ తిమ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీజే అబ్దుల్‌కలాం జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి



విద్యార్థులకు సందేశమిస్తున్న ప్రగతిరెడ్డి

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్** :శ్రీరామకృష్ణ అటానమస్ డిగ్రీ కళాశాల స్వామి వివేకానంద ఆడిటోరియంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించి కలాం చిత్రపటానికి ఆయనతో పాటు ప్రగతిరెడ్డి, సుబ్బయ్య, విద్యార్థులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ప్రగతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కలాం జీవిత చరిత్రను చదవాలని అటువంటి మహానీయులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రాష్ట్రపతిగా విశేషమైన సేవలందించి దేశ ప్రజలకు మార్గదర్శకుడుగా నిలిచాడని మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా నిలిచారని అన్నారు. రామేశ్వరంలో ఒక సాధారణ కుటుంబంలో అక్టోబర్ 15,1931న జన్మించారని ఉన్నతమైన చదువులు చదవడానికి కూడా ఇబ్బంది పడ్డారన్నారు. ఇంజనీరింగ్ డిగ్రీ పట్టాలు పొంది దేశ రక్షణకు అవసరమైన భారత ప్రభుత్వ ఆయుధాగార పరిశ్రమలో శాస్త్రవేత్తగా చేరి అచంలచలమైన కఠోర శ్రమతో భారతదేశానికి అనేకమైన ఆయు . దాలు, క్షిపణులు తయారు చేసే స్థాయికి ఎదిగారని భారతదేశ ఇస్రో సంస్థకు అనేక సేవలు అందించారని తెలిపారు. క ళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఏపీజే అబ్దుల్ కలాం ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అనేకమైన ఒడిదుడుకులు ఎదుర్కొన్నార న్నారు. ఆర్మీలో ఎన్నిక కాలేక కుంగిపోయారు. తరువాత తేరుకుని మన నుంచి ఒకటి దూరమవుతుంటే ఇంకొకటి ఏదో దగ్గర అవుతుందన్న జీవిత సత్యాన్ని తెలుసుకుని నిరాశపడ కుండా అనేక ప్రయత్నాలు చేశాడన్నార. ఈకార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ లలితా సరస్వతి, రమణమ్మ, వసంతకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.



# గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో వ్యక్తి మృతి

**కల్లూరు మేజర్ న్యూస్:** కర్నూలు జిల్లా,గూడూరు మండలం,కె.నాగలాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో గత సోమవారం కుర్నూలు – బళ్ళారి రోడ్డు,ఎస్సార్ పెట్రోల్ బంకు సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీ కొనడంతో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు నాగలాపురం ఎస్సై వి.టి. ఆశాలత పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.ఒక గుర్తు తెలియని వ్యక్తిని,ఒక గుర్తు తెలియని వాహనం గుద్దడం వలన రక్త గాయాలు కలిగి రోడ్డుపై పడి ఉన్నాడని,సదరు వ్యక్తి లేత గులాబీ రంగు టి షర్టు (పింకూ కలర్ ),నలుపు,తెలుపు,నిలువు గీతల పాయింటు ధరించి ఉన్నాడన్నారు. కుడిచేతిపైన హరిత లవ్ అనే సింబల్ పచ్చబొట్టు కలదన్నారు.సదరు వ్యక్తి పుట్టుమచ్చలు,కుడిపక్క ఎదపైన ఒక నల్లటి పుట్టుమచ్చ,ఎడమవైపు పొట్టపై నల్లటి పుట్టుమచ్చ కలదన్నారు.మృత దేహాన్ని కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మార్చురీ నందు భద్ర పరచిన్నట్లు పేర్కొన్నారు.మృతుడి రక్తసంబంధీకులు ఎవరు రానందున వీఆర్వో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చెప్పారు.ఎవరైనా మృతుడి గురించి వివరాలు తెలిసిన యెడల కె.నాగలాపురం పోలీస్ స్టేషన్ ఎస్సై వి.టి.ఆశ లత ఫోన్ నెంబర్ 9121101068,కర్నూలు రూరల్ సిఐ ఎం.చంద్ర బాబు నాయుడు ఫోన్ నెంబర్ 9121101065 ను సంప్రదించాలని ఎస్సై తెలిపారు.

# బొమ్మన శివశంకర్‌రెడ్డి మృతి బాధాకరం

## డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి


బొమ్మన శివశంకర్‌రెడ్డి మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కోట్ల

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని మండల టిడిపి సీనియర్ నాయకులు బొమ్మన శివశంకర్‌రెడ్డి అనారోగ్యంతో మంగళవారం కర్నూలు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బొమ్మన శివశంకర్‌రెడ్డి మృతి విషయం తెలుసుకున్న కేంద్ర మాజీ మంత్రివర్యులు, డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కేఈ.ప్రభాకర్, పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ.శ్యాంబాబు, జిల్లా టిడిపి సీనియర్ నాయకులు ఎదురు విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపిపి బొమ్మన దశరథరామిరెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు బొమ్మన సుబ్బారెడ్డి, పత్తికొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ తనయుడు కంగాటి రామ్మోహన్‌రెడ్డి, మండల వైకాపా కన్వీనర్ బొమ్మన రవీంద్రనాథ్‌రెడ్డి, బ్రహ్మగుండం ఆలయ చైర్మన్ బొమ్మన పెద్దిరెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు దేశాయి సమీర్‌కుమార్‌రెడ్డి, పలువురు టిడిపి నాయకులు, వైకాపా నాయకులు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు.

# అభివృద్ధి లక్ష్యాలతో జిల్లా ప్రణాళికను రూపొందించాలి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** అభివృద్ధి లక్ష్యాలతో స్వర్ణాంధ్రఏ 2047 జిల్లా ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో స్వర్ణాంధ్రఏ 2047 జిల్లా ప్రణాళిక రూపకల్పనపై కలెక్టర్ అధికారులతో చర్చించారు.. పరిశ్రమల ఏర్పాటు, మార్కెటింగ్, హార్టికల్చర్ అభివృద్ధి,వ్యవసాయం తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు. ఈసమావేశంలో సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, ఏపీఐఐసీ జెడ్ ఎం శ్రీనివాసరెడ్డి, ఐఐఐటిడియం డీన్ సత్యబాబు, కృష్ణారావు, మార్కెటింగ్ శాఖ ఏడి తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల ప్రగతే దేశ ప్రగతి



**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** పల్లెల ప్రగతే దేశ ప్రగతి అని ఎంపీడీవో మధుసూదన్‌రెడ్డి, తెదేపా నాయకులు అన్నారు. మంగళవారం మండలంలోని రేగడగూరు గ్రామంలో రూ. 9.4 లక్షలతో సిసి రోడ్డుకు భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిన రోజు దేశ ఆర్థిక వ్యవస్థ బాగుంటుందని, అన్ని రకాల మౌళిక వసతులు కల్పిస్తే వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రామసుబ్బారెడ్డి, వంగాల కృష్ణారెడ్డి, పిఆర్ఎఇ శ్రీనివాసులు, ఉపాధి హామీ ఎపిఓ మల్లిఖార్జున, టిఎ, ఎస్ఎ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం జీవితం విద్యార్థులకు స్ఫూర్తిదాయకం

**మహానంది, మేజర్‌న్యూస్ :** మాజీ రాష్ట్రపతి, భారతరత్న అవార్డు గ్రహీత ఎపిజె అబ్దుల్ కలాం జీవితం విద్యార్థులకు స్పూర్తిదాయమని ఇన్‌చార్జి ప్రిన్సిపల్ పీర్ బాష తెలిపారు. మంగళవారం అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని తిమ్మాపురం ఆదర్శ పాఠశాలలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కలాం జీవితం యువతరానికి స్పూర్తి అనే అంశం తెలుగు ఉపాధ్యాయులు నీలం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సామాన్య కుటుంబం నుంచి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన అబ్దుల్‌కలాం జీవితం విద్యార్థులకు నేటి యువతకు ఎంతో ఆదర్శదాయకమన్నారు.

## చిప్పగిరి ఎస్సై సతీష్ కు సన్మానం చేసిన టీడీపీ నాయకులు


ఎస్సై సతీష్ ను సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

**చిప్పగిరి, మేజర్‌న్యూస్:** చిప్పగిరి ఎస్సై గా భాధ్యతలు చేపట్టిన ఎస్సై సతీష్ కు టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, వైకుంఠం జ్యోతి ఆదేశాల ఆదేశాల మేరకు నంచర్ల గ్రామ టిడిపి నాయకులు ఊసిని రామాంజనేయులు, తిమ్మప్ప, వెంకటేశులు, రవితేజ, తలారి ఎర్రిస్వామి, ఎం.శంకర్, ఉసేన్, రామాంజనేయులు, రాజశేఖర్ తెలుగుదేశం నాయకులు సురేష్, అఖిల్‌కుమార్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాలతో సన్మానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూడాలని కోరారు.గతంలో చిప్పగిరి ఎస్సైగా పనిచేసి మళ్లీ అదే స్టేషన్ కు రావడం సంతోషాదాయకమని వారు తెలిపారు.

## రైతులు వ్యవసాయ అధికారులు సలహాలు పాటించాలి


మాట్లాడుతున్న మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ గౌడ్

**ఆలూరు, మేజర్‌న్యూస్:** రైతులు వ్యవసాయ అధికారులు సలహాలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ గౌడ్ సూచించారు. మంగళవారం ఆలూరులోని ముద్దనగేరి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ఏడీఏ సునీత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో టీడీపీ రైతు సంఘం నాయకులు నారాయణరెడ్డి, సర్పంచ్ సుధాకర్ రెడ్డి,దేవిరెడ్డి,రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తాము వేసిన పంటలను ఖరీఫ్,రబీలలో ఈ క్రాప్ చేయించుకోవాలని తెలిపారు.అధిక వర్షాలకు పంటలు దెబ్బతినకుండా కాపాడుకోవాలని పొలంలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు.కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## తహశీల్దార్‌ను సత్కరించిన టీడీపీ నాయకులు


తహశీల్దార్ సతీష్‌ను సత్కరిస్తున్న టీడీపీ నాయకులు

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హొళగుంద మండల నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన కె.సతీష్‌కుమార్‌ను మంగళవారం టీడీపీనాయకులు శాల్వకప్పి పూలమాలను వేసి సత్కరించారు.మండలంలో ప్రజలకు మంచి సేవలను అందించి వెంటనే పనులు చేయాలని కోరారు.కార్యక్రమంలో టీడీపీ మాజీ కన్వీనర్ వీరనగౌడ,మైనార్టీ నాయకులు అబ్దుల్ సుభాన్,మోహిన్,జాకీర్,సలీం కార్యకర్తలు పాల్గోన్నారు.ఆదేవిధంగా ఎంఆర్‌పిఎస్ నాయకులు వెంకటేశ్,కార్యకర్తలుకూడా తహశీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాల్వను వేసి పూలమాలతో సత్కరించారు.

## వర్షాల భారీ నుంచి పంటలను కాపాడుకోండి


పొలంబడిలో పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** తుపాను కారణంగా వర్షాలు బాగా కురుస్తున్నాయని, రైతులు అప్రమత్తంగా ఉండి వర్షాల భారి నుంచి పంటలను కాపాడుకోవాలని మండల వ్యవసాయాధికారి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బాపనంతాపురం గ్రామం అర్బన్ రైతు సేవా కేంద్రం నందు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ వర్షాల కారణంగా కంది పంటలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉండడం వల్ల కుళ్లు తెగులు ఆశించే ప్రమాదం ఉందన్నారు. అలాగే రైతులు రబీలో సాగు చేసే మినుము, శనగ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. వ్యవసాయాధికారుల సూచనలు, సలహాల మేరకు పంటల సాగు చేపడితే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించవచ్చని అన్నారు. పంటల సాగులో చిన్నపాటి మెలకువలు పాటిస్తే నాణ్యమైన దిగుబడి పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సెరికల్చర్ అధికారి రాజశేఖర్, ఎంపిఇఓలు రవిగౌడు, శ్రీను, కౌలు రైతు సంఘం అధ్యక్షులు అస్రఫ్ అలి, కృషి పండ్లతోట రైతు సేవా సంఘం అధ్యక్షులు బైరాపురం మహబూబ్ బాష, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు పోలీసులు అండగా ఉండాలి

### – పోలీస్‌స్టేషన్లలో జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీలు


రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ


ఎస్.ఐలతో మాట్లాడుతున్న ఎస్పీ

**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** ప్రజలకు పోలీసులు అండగా ఉండాలని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెద్దతుంబళం, ఇస్వీ పోలీస్ స్టేషన్లను డివిఎస్పీ సోమన్న, రూరల్ సిఐ నల్లన్నతో కలిసి జిల్లా ఎస్పీ తనిఖీలు నిర్వహించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మట్కా, పేకాట, జూదం, అక్రమ మద్యంపై వంటి వాటిపై పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం పెద్దతుంబళం పోలీస్‌స్టేషన్ ఆవరణంలో జిల్లా ఎస్పీ కొబ్బరి చెట్టును నాటారు. జిల్లా ఎస్పీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, సిఐ గుణశేఖర్, ఎస్.ఐలు మహేష్, నాగేంద్ర, రామాంజనేయులు ఉన్నారు.

# అబ్దుల్‌కలాంను ఆదర్శంగా తీసుకొని ఉన్నతంగా ఎదగాలి


చెంచు, పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

- డీఎస్పీ రామాంజి నాయక్, ఎంఇఓ సురేష్ కుమార్
- జవ హర్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా అబ్దుల్‌కలాం జయంతి వేడుకలు
- చెంచులకు , కార్మికులకు చీరలు పంపిణీ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** మహా మేధావి, ప్రముఖ శాస్త్రవేత్త, మాజి రాష్ట్రప్రతి ఎపిజె అబ్దుల్ కలాంను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ఉన్నతంగా ఎదగాలని డివిస్పి రామాంజి నాయక్, ఎంఇఓ సురేష్ కుమార్‌లు అన్నారు. మంగళవారం పట్టణంలోని జగద్గురు మఠంలో అబ్దుల్ కలాం స్మారక కమిటి కన్వీనర్ జవహర్‌నాయక్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం 93వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డివిస్పీ రామాంజి నాయక్, ఎంఇఓ సురేష్ కుమార్, ప్రముఖ సామాజిక వేత్త ఆకుల సలాం పాల్గొని అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డివిస్పీ, ఎంఇఓలు మాట్లాడుతూ గొప్పశాస్త్రవేత్త, క్షిపణి పితామహుడు, భారతదేశ కీర్తి ప్రతిష్టతలను ఖండాంతరాలకు వ్యాపింపజేసిన మహామేధావి , మహోన్నత వ్యక్తి అబ్దుల్ కలాం అన్నారు.౹ ప్రతి ఒక్కరు మహనీయున్ని ఆదర్శంగా తీసుకొని కష్టపడి పట్టుదలతో సాధనచేస్తే సాధించనిదంటే ఏమి లేదని అన్నారు. అబ్దుల్ కలాం లాంటి మహనీయుని జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ఉన్నతంగా ఎద గాలన్నారు. అనంతరం తల్లిదండ్రులను లేని వెంకటాపురం పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని అమృతకు పదివేల రూపాయాలను ఆకుల సలాం చేతుల మీదుగా అందజేశారు. పారిశుద్ధ కార్మికులకు, అమలాపురం చెంచుగూడెం చెంచుమహిళలకు డివిస్పీ, ఎంఇఓలు చిరలు పంపిణీ చేశారు. వివిధ రంగాలలో సామాజిక సేవా దృక్పథం కలిగిన వెంకటసుబ్బయ్య, రాంప్రసాద్, సలాం బాష, రుక్మిణి, యుగంధర్, మక్బుల్‌బాష, అల్తాఫ్‌హుశేన్, ప్రభాకర్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం స్మారక సమితి నాయకులు శీలం శేషు, వాసుదేవరెడ్డి, రియాజ్, పిడి దేవానంద్, పారిశుద్ధ్య కార్మికులు, చెంచు మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండుగతో గ్రామాలు అభివృద్ధి



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలలో భాగంగా నాయకల్లు గ్రామ పంచాయితీ నందు రూ.17 లక్షలుతో 5 సిసి రోడ్లు ప్రారంభించుటకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల అభివృద్ధి అధికారి జి నాగ శేషాచల రెడ్డి డీ ఈ పి.ఆర్ నాగిరెడ్డి ఈఓఆర్డి నాగేష్ ఏ ఈ పి ఆర్ రవి మోహన్ రెడ్డి గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎమ్ ఈ ఓ1 శ్రీనివాసులు ఏపీవో మద్దేశ్వరమ్మ మరియు పంచాయతీ సెక్రెటరీ శేషన్న తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ ఫైనాన్స్ అర్బన్ డెవలప్మెంట్ డైరెక్టర్ కె రామాంజనేయులు మరియు సీనియర్ నాయకులు మాదేశ, మాజీ సర్పంచ్ నీలకంఠం యుద్ధం రమణ బోయ రామకృష్ణ, బోయ శ్రీనివాసులు ,లక్ష్మీ నారాయణ,మురళి కొంగనపాడు వినోద్ మరియు గ్రామ ప్రజలు కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**కొంగనపాడు గ్రామంలో....**

పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలలో భాగంగా కొంగనపాడు గ్రామ పంచాయితీ నందు రూ 15 లక్షలకు సి.సి రోడ్ల. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల అభివృద్ధి అధికారి జి నాగ శేషాచల రెడ్డి ,ఈఓఆర్డి నాగేష్, డి ఈ ఈ పి ఆర్ నాగిరెడ్డి ఏ ఈ పి ఆర్ రవి మోహన్ రెడ్డి , గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఏపీవో మద్దేశ్వరమ్మ , ఈ సి మధు, పంచాయతీ సెక్రెటరీ శ్రావణ్ కుమార్, కొంగనపాడు సచివాలయం సిబ్బంది మరియు తదితర అధికారులు పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో బెస్త సాదికారిక కమిటి జిల్లా కార్యవర్గ సభ్యులు వినోద్ కుమార్, కొంగనపాడు సీనియర్ నాయకులు నాగయ్య గోరంట్ల ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ డి రామాంజనేయులు మర కొంగనపాడు గ్రామ ప్రజలు కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కూటమి పాలనలో పల్లెలకు వెలుగు

### మాచాపురం గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీవీ

**నందవరం, మేజర్ న్యూస్ :** గత వైసీపీ ప్రభుత్వం నిధులు మళ్ళించి నిర్వీర్యం చేసిన పంచాయతీలో కూటమి ప్రభుత్వం రాకతో తిరిగి వెలుగు వస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం నందవరం మండలం మాచాపురం గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించి గోకులం షెడ్లు, 10లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ, నూతన సచివాలయాన్ని ప్రారంభించారు. ఇటీవల కుంటలో పడి చనిపోయిన ఇద్దరు చిన్నారుల కుటుంబాలకు రూ.పదివేల చొప్పున ఆర్థిక సాయం వారి కుటుంబ సభ్యులకు అందించారు. అలాగే గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత పశువుల మెడికల్ క్యాంపును ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ గ్రామాలను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పథంలో తీసుకువెళ్లేందుకు కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. మాచాపురం గ్రామంలో 40 లక్షలతో ప్రతి ఇంటికి కొళాయి అందించే కార్యక్రమం త్వరలోనే శ్రీకారం చుడతామన్నారు. గురు రాఘవేంద్ర ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు నాయుడు దశలవారీగా అమలు చేస్తారన్నారు. ఇందులో భాగంగానే ఇచ్చిన మాట ప్రకారం 3 వేల పెన్షన్ నుండి 4వేలకు పెంచిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. మరో పథకం దీపావళికి ఉచితంగా ప్రతి ఇంటికి గ్యాస్ సిలిండర్ అందించే కార్యక్రమాన్ని శ్రీకారం చుడతారని తెలిపారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పల్లె పండుగ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాచాపురం గ్రామం మాజీ సర్పంచ్ ఖాసీం వలి, మండల అధ్యక్షుడు చిన్న రాముడు, తహసీల్దార్, ఎంపీడీవో, ఆయా శాఖల అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


మాచాపురం గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే బీవీ

# దొర్నిపాడు మండలాన్ని అభివృద్ధి బాటలో తీర్చిదిద్దుతా

## - ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



ఎమ్మెల్యేకు శాలువ పుష్పగుచ్ఛం అందించిన సొసైటీ సి.ఈ.ఒ హర్షవర్ధన్, సిబ్బంది



ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**దొర్నిపాడు, మేజర్‌న్యూస్ :** ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని దొర్నిపాడు మండలాన్ని అభివృద్ధి బాటలో తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని డబ్ల్యు గోవిందిన్నె, దొర్నిపాడు గ్రామాలలో ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధులతో సీసీ రోడ్లకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మండల కేంద్రమైన దొర్నిపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో మండల సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తాలుకా మొత్తంలో గత 5సంవత్సరాలు కాంట్రాక్టర్లు రోడ్ల పనులు చేయకుండా ఆపివేసినారు వారందరికీ నేను ఒకటే చెబుతున్నా పనులు చేయనిచోట పనులు మొదలుపెట్టండి లేదంటే మీపై చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. గత ఐదు సంవత్సరాలు గత ప్రభుత్వంలో కొంత మంది పనులు చేశారు కొంత మంది మేము ఏమి చేసినా చెల్లుతుందని మమ్మల్ని ఎవ్వరూ ఏమి చేయలేరనే ఉద్దేశంతో ఉన్నారని మేము అయితే పార్టీలకతీతంగా పనులు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. గత ప్రభుత్వంలాగా మా ప్రభుత్వం కాదని ఇది ప్రజల ప్రభుత్వమని ప్రతి ఒక్కరికీ పార్టీలకతీతంగా సమన్యాయం జరుగుతుందని ఆమె అన్నారు. మండల సమావేశంలో ఏ సమస్యలు అయితే చెప్పారో అవంటి ఓటిని సంబంధిత అధికారులతో మాట్లాడి ఖచ్చితంగా నెరవేరుస్తామని హామి ఇచ్చారు. కాగా మండల తహశీల్దార్ సుభద్ర సమావేశానికి రాకపోవడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. తహశీల్దార్‌కు ఫోన్ చేసి ముఖ్యమైన సమావేశానికి రాకపోవడంపై ప్రశ్నించారు. అనంతరం సొసైటీ కార్యాలయంను ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని వినతీపత్రాలు తీసుకొని ప్రతి ఒక్కటి నెరవేరుస్తామని ప్రజలకు హామి ఇవ్వడం జరిగింది. ఇది ప్రజల ప్రభుత్వం ప్రజల కోసం ఉన్న ప్రభుత్వం మీతో మంచి ప్రభుత్వం అనుకునేలాగా పనులు చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం అన్ని నెరవేరుస్తామని ప్రతి ఒక్కరూ సర్పంచ్‌లు కానీ, ఎంపిటిసీలు , జెడ్‌పిటిసీలు, ఎంపిపిలు అందరూ సహకరించాలని ప్రభుత్వం నుంచి వచ్చే పథకాల నిధులు పార్టీలకతీతంగా ఇవ్వడం జరుగుతుందని హామి ఇవ్వడం జరిగింది. అధికారులు కూడా ప్రజా సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, టీడీపీ నాయకులు భూమా సందీప్ రెడ్డి, భూమా సంతోష్ రెడ్డి, జి. క్రిష్ణా రెడ్డి, రైతు సంఘం నాయకులు సిద్ధి సత్యనారాయణ, ఎంపిపి అమర్నాథ రెడ్డి, జెడ్‌పిటిసి శకుంతలా రెడ్డి, ఎంపిడిఒ సావిత్ర, ఈ.ఒ.పి.ఆర్డీ సులోచన, చెలుంగారి అంకన్న యాదవ్, బొబ్బూరు వెంకటస్వామి, బొబ్బూరి క్రిష్ణయ్య, బాల సుబ్బయ్య, అన్ని గ్రామాలకు చెందిన పార్టీ కార్యకర్తలు ప్రజలు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ డా.కటిక మహమ్మద్ బాషాకు అరుదైన గౌరవం

## ఐకానిక్ పీస్ అవార్డ్ కౌన్సిల్ డాక్టరేట్ ప్రదానం







**కర్నూలురూరల్, మేజర్‌న్యూస్ :** కర్నూలు నగరం,లక్ష్మి నగర్ కు చెందిన సాఫ్ట్ వేర్ ఇంజినీర్ డా.కటిక మహమ్మద్ బాషాకు అరుదైన గౌరవం దక్కింది. అయన సేవలు గుర్తించిన ఐకానిక్ పీస్ అవార్డ్ కౌన్సిల్ ఆధ్వర్యంలో డాక్టరేట్ ప్రదానం చేసింది.సాఫ్ట్ వేర్ ఇంజినీర్ గా విధులు చేస్తూనే కర్నూలు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన 4500మందికి కటిక మహమ్మద్ బాషా ఉచిత వైద్య సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.కావున ఆయన సేవలను ఐకానిక్ పీస్ అవార్డ్ కౌన్సిల్ గుర్తించిన సందర్భంగా అయన సేవలను గౌరవిస్తూ ఈ నెల 15వ తేదీన డాక్టరేట్ ప్రధానం చేసింది. డా.కటిక మహమ్మద్ బాషా మాట్లాడుతూ పేదలకు సేవలు అందించడంలో తనకు ఎంతో సంతృప్తి కలిగిస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్ లో కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యసేవలు చేస్తానని ఆయన తెలిపారు.

## కొత్తూరు సుబ్బరాయున్ని సందర్శించిన

# కోడుమూరు మాజీ ఎమ్మెల్యే మురళీకృష్ణ



**పాణ్యం, మేజర్‌న్యూస్:** ప్రముఖ శైవ క్షేత్రం పాణ్యం మండలం ఎస్ కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని కోడుమూరు నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే మురళీకృష్ణ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భముగ ఆలయ అధికార సిబ్బంది, గ్రామ పెద్ద అర్చకులు ఆలయ మర్యాదలతో స్వామివారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించి ప్రసాదం అందజేశారు.

# ప్రజల సమస్యలను పరిష్కరించడానికే ప్రజావేదిక : కోట్ల



**బేతంచర్ల, మేజర్‌న్యూస్ :** ప్రజల సమస్యలను పరిష్కరించడానికే ప్రజా వేదిక కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టారని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో ప్రజా వేదిక కార్యక్రమాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ భాషిరునిషాబేగం, ఎంపీడీవో ఫజల్ రహమాన్, తాసిల్దార్ ప్రకాష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. అంతకుముందు ఆర్.కొత్తపల్లి, ఆర్.బుక్కాపురం గ్రామలలో పల్లె పండుగ కార్యక్రమాన్ని సర్పంచులు నాగరాజు, మహాలక్ష్మిల ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించడానికి పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. గ్రామాలలోని ప్రజలు తమ కాలనీలలోని సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.అనంతరం గ్రామ అభివృద్ధి కోసం సిసి రోడ్లకు భూమి చేశారు. ప్రజా వేదికకు మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు తమ సమస్యల పరిష్కరం కోసం అర్జీ రూపంలో ఇవ్వగా వాటిని పరిశీలించి ఆయా శాఖ అధికారులకు సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు. ప్రజావేదిక కార్యక్రమానికి సుమారు 75 మంది తమ సమస్యల పరిష్కరం కోసం అర్జీలు ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఇంజనీర్ మహేష్,ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ వెంకటేశ్వర్ రెడ్డి,ఆర్అండ్ బి ఏఈ మధు,డాక్టర్ చరణ్ రాజు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



వారోత్సవాల దృశ్యం

# పల్లె పండగ పంచాయతీ వారోత్సవాలు

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండగ పంచాయితీ వారోత్సవాలు సోమవారం నుండి ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా మంగళవారం అప్పలాపురం, సంకలాపురం, కైప, టంగుటూరు గ్రామాలలో నిర్వహించారు. ఈ వారోత్సవాల్లో మండలస్థాయి అధికారుల సమస్యల్లో ఆయా గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# లొద్దిపల్లె బొడ్డువాని పల్లెలో పొలం పిలుస్తోంది



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని లొద్దిపల్లె బొడ్డువాని పల్లె గ్రామాలలో వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుధాకర్ పాల్గొని కంది పంటలను పరిశీలించి ఆయా గ్రామాలలో రైతు భరోసా కేంద్రాలలో రైతులతో సమావేశం నిర్వహించారు. రైతులతో మాట్లాడుతూ కంది పంటలో పురుగు లేత ఆకులను పూత పిందెలను కాయలను కలిపి గూడుగా చేసుకొని గూడు లోపలే ఉంటూ లోపల పదార్థాలను తిని వేయడం వలన పంట దిగుబడి తగ్గుతుందని నివారణకు ఇండక్షీ కార్బ్ ఒక ఎంఎల్ లేదా తయోడికార్బ్ ఒక గ్రాము, లేదా ఏపీపెట్ 1.5 గ్రామం లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని అదేవిధంగా ఖరీఫ్లో సాగు చేసిన పంటల జాబితాను రైతు సేవా కేంద్రాల్లో ఉంచడం జరిగిందని అభ్యంతరాలు ఏమైనా ఉంటే రేపటిలోగా రైతు సేవ కేంద్రాల్లో సరి చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ మధు రైతు సేవా కేంద్ర సిబ్బంది ఆనందలక్ష్మి, లొద్దిపల్లి గ్రామ రైతులు మద్దిలేటి డబ్బుల శ్రీరాములు దారం రామచంద్ర రెడ్డిరమణారెడ్డి గిడ్డయ్య, కురువ నారాయణ బొడ్డువాని పల్లె గ్రామ రైతులు గోపాల్ రెడ్డి ఆదినారాయణ రెడ్డి రైతు సేవా కేంద్రాల సిబ్బంది ఆయా గ్రామాల్లోని రైతులు పాల్గొన్నారు.

# వాల్మీకి జయంతి రాష్ట్ర పండుగను జయప్రదం చేయండి

## టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి



**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** ఈ నెల తేది 17వ తేదీ గురువారం మహర్షి శ్రీ వాల్మీకి జయంతి పండుగను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని ఈ వేడుకలకు జిల్లాలోని అన్ని వర్గాల ప్రజానీకం హాజరై జయప్రదం చేయాలని టిడిపి కర్నూలు జిల్లా అధ్యక్షుడు పి. తిక్కారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, బీసీ సెల్ అధ్యక్షుడు సత్రం రామకృష్ణుడులు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడారు. గురువారం ఉదయం10 గంటలకు కర్నూలు కలెక్టరేట్ సునయన ఆడిటోరియం నందు నిర్వహించే ఈ జయంతి వేడుకలకు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టి.జి. భరత్ తో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్యనేతలు హాజరు కానున్నారని తెలిపారు.నేటికీ శ్రీరాముని గురించి ప్రజలు తెలుసుకో గలుగుతున్నారంటే వాల్మీకి మహర్షినే కారణమని, అనాడు వారు రామాయణాన్ని రచించి దేశానికి ఒక ఆదర్శమూర్తి చరిత్రను తెలుసుకునే అవకాశాన్ని కలుగజేసిన మహానీయులన్నారు. అలాంటి మహానీయుని జన్మదిన వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం తరుపున నిర్వహించేందుకు నిర్ణయించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు ప్రత్యేక దన్యవాదములు తెలియజేశారు. టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రభుత్వాన్ని వాల్మీకి జయంతిని అధికారకంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారని ఆ హామీ మేరకు వాల్మీకి జయంతిని పండుగల నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు రామాంజనేయులు, యస్. షేక్షావలి తదితరు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు భూమి పూజ



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కొమరోలు చెన్నం శెట్టి పల్లె వెంకటాపురం సోమయాజుల పల్లె గ్రామాలలో ఎంపీడీఓ శ్రీనివాసులు, కొమరోలు సర్పంచ్ రామచంద్రుడు, సోమయాజుల పల్లె సర్పంచ్ జయమ్మ అధికారులతో కలిసి సిసి రోడ్ల నిర్మాణా అభివృద్ధి పనులకు మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సర్పంచులు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ నిధుల తో కొమరోలు గ్రామంలో ఐదు లక్షల రూపాయలతో,సోమయాజుల పల్లెలో ఏడు లక్షల రూపాయలతో, చెన్నం శెట్టి పల్లె ఐదు లక్షల రూపాయలతో, వెంకటాపురం గ్రామంలో మూడు లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజలు చేయడం జరిగిందని పల్లెలను ప్రగతి పథంలో నడపడమే ప్రభుత్వ ధ్యేయమని గ్రామాల్లో కల్వర్టు నిర్మాణాలు వీధి దీపాలు త్రాగునీరు తదితర వాటితో పాటు మౌలిక వసతులు కల్పించి గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు పల్లెల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి సుబ్బరాయుడు పిఆర్ఏఈ సురేంద్ర నాథ్ రెడ్డి ఏపీవో కుమార్ సాయినాథ్, పంచాయతీ కార్యదర్శులు రవికుమార్, లక్ష్మీకాంతరెడ్డి ఆయా గ్రామాలకు చెందిన సచివాలయ సిబ్బంది కూటమి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే పల్లె పండుగ లక్ష్యం..ఎంపిడిఓ.రాణెమ్మ



వివిధ గ్రామాలలో అభివృద్ధి పనులకు భూమి పూజ

**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కంబదహాల్, చింతమాని పల్లె, పలుకు దొడ్డి గ్రామాలలో మంగళవారం పలు అభివృద్ధి పనులకు భూమీ పూజ కార్యక్రమము నిర్వహించారు. కంబదహాల్ గ్రామ సర్పంచ్ కే.చిన్నఈరమ్మ,ఎంపిటిసిశోభా రాణి, చింతమాని పల్లే సర్పంచ్ బి.రోజా ఎంపిటిసి గొల్ల రంగమ్మ, పలుకుదొడ్డీ ఉప సర్పంచ్ కు నాగమ్మల ఆధ్వర్యములో ఈ కార్యక్రమములు నిర్వహించారు. ఉపాది హామీ పథకం ద్వారా కంబదహాల్ ,పలుకుదొడ్డి గ్రామాలకు చెరో10లక్షలతో సిసి రోడ్లు నిర్మించనున్నారు, ఇందులో బంగంగా గ్రామానికి రెండు చొప్పున మినీ గోకులం షెడ్లను నిర్మించుకొనుటకు గ్రామానికి నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని మొదటి దఫలో పై రెండు పనులను వెంటనే మొదలుపెట్టి పూర్తి చేయాలని ఎంపిడిఓ రాణెమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు,చిన్న రాముడు, సత్యరెడ్డి, దానప్ప, తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులకు అందుబాటులోకి..

**ఎమ్మిగనూరు టౌన్,మేజర్‌న్యూస్ :** చిరు వ్యాపారులకు హ్యాకథాన్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు అమెజాన్ ఇండియా సెల్లింగ్ పార్ట్‌నర్ సర్వీసెస్ డైరెక్టర్ అమిత్ నందా తెలిపారు. హ్యాకథాన్‌కి ఈ నెల 14న దర ఖాస్తులు తెరువబడ్డాయనీ, నవం బర్ 14న ఐడియా సమర్పణకు తుది గడువు. నవంబర్ 18న షార్ట్‌లిస్ట్ చేసిన ఆలోచనల ప్రకటన చేయబడుతుందన్నారు. నవంబర్ 24న ప్రోటోటైప్ సమర్పణ, డిసెంబర్ 5-6న వర్చువల్ డెమో డేస్ జరుగు తాయనీ వెల్లడించారు. డిసెంబర్ 10న అమెజాన్ సమ్భవ్ 2024లో విజేత ప్రకటన జరగనుంది. మరింతసమాచారం..నమోదుకు https://bit.ly/Smbhav_ Hackathon 2024 సందర్శిం చాలని అమిత్ నందా కోరారు.

## ఘనంగా కలాం జయంతి వేడుకలు




నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మాజీ రాష్ట్రపతి, మిస్సైల్ మాన్ ఆఫ్ ఇండియా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి హెచ్ ఎం కోటయ్య ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అబ్దుల్ కలాం దేశానికిచేసిన సేవలను పలువురుకొనియాడారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎర్ర గూడూరులో పొలం పిలుస్తుంది

**పాములపాడు, మేజర్ న్యూస్ :** పాములపాడు మండల పరిధిలోని ఎర్రగుడూరు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిపనిశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయాన్ని లావా సాటిగా మార్చడం ద్వారా రైతుల మధ్య పొందుతారని అన్నారు సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరువ చేయడం ద్వారా రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందచ్చ ని అన్నారు. ఈ కార్యక్రమంలో సెరికల్చర్ ఆఫీసర్ ప్రసాదరావు సాదిక్ భాషా తదితరులు పాల్గొన్నారు.



## పెద్దమర్రివీడులో పల్లెపండుగ కార్యక్రమాలు..

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్దమరివీడు గ్రామంలో మంగళవారం పల్లె పండుగ కార్యక్రమం కింద గ్రామంలోని వీదులలో సీసీరోడ్లు, డ్రైనేజి పనులకు అధికారులు, టీడీపీ నాయకులు భూమిపూజ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మణి మంజరి, పీఆర్ఎఈ శివశంకర్ మాట్లాడుతూ ఎస్ఆర్ఆజీఎస్ నిధుల కింద రూ. 15లక్షలతో సీసీరోడ్డుకు పనులు ప్రారంభించామన్నారు. బస్సులు, ఆటోల రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని వారు అన్నారు. టీడీపీ నాయకులు నాగరాజు, అబ్దుల్, మల్లేష్ ప్రభుదాస్ లు మాట్లాడతూ ఎన్నికల సమయంలో పల్లెనిద్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ఇచ్చిన హామీని ఆయన నిలబెట్టుకున్నారని తెలిపారు. పెద్దమరివీడు ప్రజలు బీవీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలలో టీడీపీ నాయకులు రాముడు,హనుమన్న,యేసేపు,శ్రీరాములు,ఉపాధిహామీసిబ్బంది,సచివాలయసిబ్బందిపాల్గొన్నారు.



పెద్దమరివీడులో సీసీరోడ్డుకు భూమి పూజ చేస్తున్న అధికారులు, టీడీపీ నాయకులు

## ఆళ్లగడ్డలో మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రపంచ విద్యార్థుల దినోత్సవం పురస్కరించుకొని మిస్సైల్ మ్యాన్‌ఆఫ్ఇండియా, 11వ మాజీ రాష్ట్రపతి భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు అపస్మా ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. అపుస్మ ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి.అమిర్‌భాష ఆధ్వర్యంలో పట్టణ సిఐ చిరంజీవి, పట్టణ ఎస్ఐ జయన్న లు విచ్చేసి ఆళ్లగడ్డ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి వై చంద్రశేఖర్, ఐ డి ఎస్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ చిరంజీవి మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ గొప్ప శాస్త్రవేత్త ఏపీజే అబ్దుల్ కలాం అని వారి జీవన విధానం మరియు వారి దర్శనికత ప్రజలకు స్ఫూర్తి దాయకమన్నారు. విద్యార్థులు ఏపీజే అబ్దుల్ కలాం జీవితాన్ని ఆదర్శంగా, మార్గదర్శకంగా తీసుకోవాలన్నారు. ఎస్సై జయన్న మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు దేశ సంపదని, కలలు కనండి సాకారం చేయండని, విద్యార్థులు చదువులో ఒక లక్ష్యాన్ని మార్గం చేసుకొని బంగారు భవిష్యత్తుకు ఎదగాలన్నారు. ఈ సందర్భంగా అపుస్మ అధ్యక్షులు అమిర్ భాష మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం నీతి నిజాయితీ నిరాడంబరత దేశభక్తి నిలువెత్తు నిదర్శనం తెలుపుతూ ఏపీజే అబ్దుల్ కలాం ఒక రచయితగా, ఇంజనీరుగా,శాస్త్రవేత్తగా, రాజకీయవేత్తగా, ప్రొఫెసర్ దేశానికి చేసిన సేవలు భారతీయుల గుండెలలో చిరస్మనీడిగా నిలిచిపోయాడన్నారు.




ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల వేస్తున్న సిఐ చిరంజీవి

## గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

**గడివేముల,మేజర్ న్యూస్:** గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించడమే ప్రభుత్వ ధ్యేయమని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. పల్లె పండుగ, పంచాయితీ వారోత్సవాలులో భాగంగా మంగళవారం గడివేములలో సిసి రోడ్డు నిర్మాణ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రోడ్డు నిర్మాణానికి పూజ చేసి ప్రారంభించారు, ఈ సందర్భంగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కొరకు టిడిపి ప్రభుత్వం ప్రతి గ్రామానికి నిధులు మంజూరు చేశారని, అందులో భాగంగా గడివేముల మండలానికి రెండున్నర కోట్ల రూపాయలు మంజూరయ్యాయని, గడివేముల మండల కేంద్రంలో 60 లక్షల రూపాయలతో సిసి రోడ్లు నిర్మాణం జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టిన తర్వాత ఐదు హామీలపై సంతకం చేశారని మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్లు, పింఛన్ల పెంపు, ల్యాండ్ టైటిల్ యాక్టర్ రద్దు, ఉచిత మూడు గ్యాస్ సిలిండర్ల గురించి వివరించారు. గత ప్రభుత్వంలో సర్పంచులకు విలువ ఉండేది కాదని, ఈ ప్రభుత్వంలో 15వ ఆర్థిక సంఘం క్రింద నిధులు మంజూరు చేశారన్నారు. అలగనూరు రిజర్వాయర్ మరమ్మత్తులను త్వరలో పూర్తిచేస్తామని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. గడివేములలో ట్రాఫిక్ సమస్య తీవ్రమైందని బైపాస్ రోడ్డు ఏర్పాటుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళమన్నారు, త్వరలోనే బైపాస్ రోడ్డు ఏర్పాటు చేస్తామన్నారు. వెలగమాను డ్యాం ఫీడర్ ఛానల్ ఏర్పాటు చేసి చివరి ఆయకట్టు వరకు రైతులకు నీరు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే చిందుకూరు గ్రామంలో 25 లక్షల రూపాయలతో ఏర్పాటు చేస్తున్న సిసి రోడ్డు నిర్మాణానికి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ దేశం సత్యనారాయణ రెడ్డి, నరేంద్ర రెడ్డి, తాసిల్దారు వెంకటరమణ, ఎంపీడీవో వాసుదేవ గుప్తా, గడివేముల సర్పంచ్ రవణమ్మ, చిందుకూరు సర్పంచ్ అనసూయమ్మ, టిడిపి నాయకులు పంట రామచంద్రారెడ్డి, సుభద్రమ్మ, ఒడ్డు లక్ష్మీదేవి, దుర్వేసి కృష్ణ యాదవ్ దుర్వేసి శ్రీనివాస్ యాదవ్, ఎస్ ఏ రఫిక్, సుదర్శన్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, కొర్రపోలురు సర్పంచ్ మూలింటి మాలిక్ భాష, తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు నిర్మాణానికి పూజ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

## దేశ ప్రగతికి పల్లెలే ప్రగతి పట్టుకొమ్మలు.. ఎమ్మెల్యే జయ సూర్య




ప్రజా సమస్యల పరిష్కార వేదికకు హాజరు

**మిడుతూరు,మేజర్‌న్యూస్ :** గ్రామాల ప్రగతే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం ప్రజా సమస్యల పరిష్కార వేదికను స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ పరిష్కార వేదికకు 67 సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అత్యధికంగా రెవిన్యూ విభాగంలో 33 అర్జీలు దీనిపై స్పందించిన ఎమ్మెల్యే అసైన్డ్ భూములలో ఏళ్ల తరబడి సాగులో ఉన్నవారు ఆన్లైన్ కాలేదని అనుకోవద్దు అసైన్మెంట్ కమిటీ నిఏర్పరిచి గ్రామాలలో ప్రభుత్వ భూసమస్యలు లేకుండా త్వరలోనే చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. జగన్ ప్రభుత్వంలో రి సర్వే చేసిన భూములను ఎల్పీ నెంబర్లు ఇవ్వడం జరిగిందని రిజిస్ట్రేషన్ కావడం లేదని కొందరు తాహాసిల్దార్ దృష్టికి తీసుకురాగా గతంలో వెబ్ ల్యాండ్ సమస్యలు ఉన్నాయని దీనిని ఎమ్మార్వో త్వరలోనే పరిష్కరిస్తారని చెప్పారు ఎమ్మార్వో గ్రామాలలో సమస్యలపై పర్యవేక్షణ చేసి పరిష్కరిస్తున్నారని దీనిపై ఎవరికి ఎలాంటి అభ్యంతరాలు ఉండకూడదని అలా చేస్తేనే గ్రామాలలో సమస్యలు తెలుస్తాయని ఎమ్మెల్యే అన్నారు ఈరోజు ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 67 సమస్యలు వచ్చాయని ఆ సమస్యలు వెంటనే అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని అధికారులనుఆదేశించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ కలెక్టర్, ఎమ్మార్వో శ్రీనివాసులు, ఎంపీడీవో దశరథ రామయ్య, డిప్యూటీ తాసిల్దార్ సుప్రియ ఆర్ఐ. జహంగీర్ మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి , చెరుకుచెర్ల రఘురామయ్య వంగల శివరామిరెడ్డి గుండం సర్వోత్తమ్ రెడ్డి సుధాకర్ రెడ్డి, సల్కోటి గోవర్ధన్ రెడ్డి, ఇద్రుష్, సబ్ బాషా, నరసింహ గౌడ్ టిడిపి నాయకులు, రైతులు వీఆర్వోలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :**

గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు మంజూరైనట్లు ఎంపీడీవో వరప్రసాదరావు తెలిపారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మంగళవారం వల్లంపాడు, వెలగటూరు, బిజినివేముల గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి ఆయా గ్రామాల సర్పంచ్‌లతో భూమి పూజ కార్యక్రమం చేశారు. వల్లంపాడు గ్రామంలో సర్పంచ్ జగదీశ్వరరెడ్డి సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని, వాటిని ఆయా గ్రామాల సర్పంచ్‌లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇఓపిఆర్‌డి ప్రకాష్ నాయుడు, ఉపాధి హామీ పథకం ఎపిఓ శ్రీ విద్య, ఎఇ చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్,అధికారులు

సూర్య



# దేశ భవిష్యత్తుకు నారీశక్తి అవసరం

- బాలికల్లో దాగివున్న శక్తిని వెలికితీయాలి
- కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** దేశ భవిష్యత్తు కోసం నారీశక్తి అవసరం ఎంతైనా ఉందని ఆ దిశలో పయనించేందుకు మొక్కవోని దీక్షతో వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుని దృఢ సంకల్పంతో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి విద్యార్థినులకు ఉద్బోధించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సెంటినరీ హాల్‌లో అంతర్జాతీయ బాలికల దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ రాజకుమారి ముఖ్య అతిథిగా పాల్గొంటూ కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి లీలావతి, వరల్డ్ విజన్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి తిరుపతిరావు, బాలికల అభివృద్ధి అధికారి సువర్చల, డిప్యూటీ డిఎంహెచ్‌ఓ శారదాబాయి, న్యాయవాది హిమబిందు, మదర్‌సొసైటీ వ్యవస్థాపకులు రామారావు, సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినిలలో సృజనాత్మకత ఆలోచనలు రేకెత్తించి ఏదైనా సాధించగలమన్న స్ఫూర్తిని తీసుకుని వచ్చారు. ప్రతిఏటా అంతర్జాతీయ బాలికల దినోత్సవం


మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

జరుపుకుంటామని ఈ ఏడాది దేశ భవిష్యత్తు కోసం బాలికల దృష్టి అనే థీమ్‌తో బాలికలు తమ లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఎన్ని సవాళ్లు ఎదురైనప్పటికి అకుంఠిత దీక్షతో ముందుకు వెళ్లి సాధించే తపన ఉండాలన్నారు. అకడమిక్ విద్యతో పాటు బాలికల్లో దాగివున్న నిద్రాణమైన శక్తిని వెలికితీసి ప్రోత్సహించే బాధ్యత తల్లిదండ్రులు, గురువులదేనని ఆమె తెలిపారు. విద్యార్థులు ఉత్తీర్ణతతో పాటు పోటీ పరీక్షలకు కూడా సిద్ధమై తాము అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు విశేష కృషి చేయాలన్నారు. వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుని మరింత ప్రతిభ కనబరిచేందుకు విద్యార్థి దశ నుంచే ఉత్సాహంతో ముందుకు వెళ్లాలన్నారు. ప్రతి విషయాన్ని విశ్లేషించి తెలియని విషయాలను మొహమాట పడకుండా ప్రశ్నించి తెలుసుకుంటే జీవితంలో స్థిరపడడానికి అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థి దశలో అనేక ఆకర్షణీయమైన వస్తువులపై మమకారం ఉంటుందని స్వశక్తితో ఆ వస్తువులను సంపాదించుకొనే కష్టపడే మనస్తత్వం కలిగి


ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు

ఉండాలన్నారు. విద్యనభ్యసించే చదువుతో పాటు పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. రాష్ట్ర, దేశ అభివృద్ధికి కూడా మహిళలు రాణించి పదిమందికి స్ఫూర్తిదాయకంగా ఉంటూ తోటి వారిని ప్రోత్సహించాలన్నారు. వివిధ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మహిళా సాధికారతపై స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లు ఆకర్షించే రీతిలో ఉన్నాయి. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినిలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణులు కావాలి

### జిల్లా కలెక్టర్ పి. రంజిత్‌బాషా

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** జిల్లాలో ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణులు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.మంగళవారం నగరంలోని దామోదరం సంజీవయ్య స్మారక మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించి, విద్యార్థులతో సంభాషించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై బోధన, పిల్లల సామర్థ్యం, ఉత్తీర్ణత తదితర అంశాల గురించి కలెక్టర్ చర్చించారు. ముందుగా పాఠశాల ఆవరణంలోని బాల బాలికలతో సంభాషిస్తూ, భోజనం చేశారా ? మెనూ ప్రకారం మీకు భోజనం అందజేస్తున్నారా, నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని ప్రశ్నించారు. మెనూ ప్రకారం భోజనం అందజేస్తున్నారని పిల్లలు సమాధానమిచ్చారు. పాఠశాలలో లైబ్రరీ ఉందా అని కలెక్టర్ ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. పాఠశాల నిర్వహణ తీరుపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ సంవత్సరం నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఏ సబ్జెక్టు లో ఎంత మంది పాస్ అయ్యారని టీచర్స్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం పదవ తరగతి చదివే విద్యార్థులతో పాటు ఫెయిల్ అయిన వారు కూడా పాస్ అయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు.జిల్లాలో పదవ తరగతి విద్యార్థులకు ఉత్తమ ఉపాధ్యాయులతో పాఠ్యాంశాలు బోధించేందుకు వర్చువల్ పద్ధతిలో ఏర్పాట్లు చేయాలని కలెక్టర్



డిఈఓను ఆదేశించారు. వర్చువల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు, బాగా బోధించే ఉపాధ్యాయులను ఎంపిక చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి విద్యార్థి పదవ తరగతి పరీక్షల్లో కచ్చితంగా పాస్ అయ్యేలా బోధన ఉండాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో ఉపాధ్యాయులు, మున్సిపల్ కమీషనర్ ఎస్.రవీంద్రబాబు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డిఈఓ శామ్యూల్, కర్నూల్ అర్బన్ తహసీల్దార్ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# విజేతను అభినందించిన మంత్రి ఫరూక్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని విజయదశమి సందర్భంగా జివి మాల్‌లో ఏర్పాటు చేసిన నవరాత్రులు జివి కానుకలలో మొదటి బహుమతి విజేత కారును గెలుచుకున్నందుకు మంత్రి ఫరూక్ ఫోన్ చేసి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి


జివి మాల్‌లో లక్కీ డిప్ తీస్తున్న మంత్రి ఫరూక్

మాట్లాడుతూ జివి మాల్ ఎందరికో ఉపాధి కల్పిస్తుందన్నారు. నంద్యాల పట్టణంలో మరియు కార్పొరేట్ స్థాయిలో షాపింగ్ మాల్ ఏర్పాటయితే ఎందరికో ఉపాధి కల్పించినట్లవుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్, సీనియర్ న్యాయవాది మార్క్‌పెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి, కౌన్సిలర్ ఖండే శ్యామ్‌సుందర్‌లాల్, రియల్ ఎస్టేట్ వ్యాపారి పబ్బతి వేణు, మారం శ్రీనివాసుల చేతుల మీదుగా లక్కీ డిప్ నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు.

# బాధితులకు న్యాయం చేస్తాం : ఎమ్మెల్యే


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**ఆదోని, మేజర్‌న్యూస్ :** నష్టపోయిన బాధితులకు న్యాయం చేస్తామని కూటమి ఎమ్మెల్యే పార్థసారధి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక స్వగృహంలో ఎమ్మెల్యే బాధితులతో కలిసి మాట్లాడుతూ, మండిగిరి పరిధిలోని 352 సర్వే నెం.లో కొనుగోలు చేసిన బాధితులకు న్యాయం చేస్తామని, నష్టపోయిన చాలామంది బాధితులు తనను సంప్రదిస్తున్నారన్నారు. కూలీ, నాలి చేసి ప్లాట్లు కొనుగోలు చేసి నష్టపోయిన బాధితులకు గూడు వింటుంటే బాధ అనిపిస్తోందన్నారు. గత ప్రభుత్వంలోని నేతలు రూపాయి, రూపాయి పోగు చేసి ప్లాట్లు కొన్న బాధితుల ప్లాట్లను కబ్జా చేశారు. అందినంత దోచేసుకున్నారు. ప్రభుత్వం మారడంతో బాధితులు తిరగబడ్డారు. అన్యాయం కోరుతూ, ప్లాట్లు కొనుగోలు చేసిన బాధితులు ఎమ్మెల్యేను ఆశ్రయించారు. ఎన్నికలముందు ఇచ్చిన హామీకి కట్టుబడి కబ్జా కోరల నుండి బాధితులను కాపాడుతానన్నారు. ఆ సర్వే నెంబర్లు కొనుగోలు చేసిన బాధితులు ముందుకొస్తే కబ్జా కోరల ఆట కట్టించి అమాయక ప్రజలకు మోసం చేసి ఎంతటి వారినైనా వదల పెట్టకుండా చట్టం ముందు నిలబెడతానన్నారు. బాధితులు కలిసి వస్తే న్యాయం చేసేవిధంగా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

### గ్రామాల అభివృద్ధి

# ప్రభుత్వ ధ్యేయం

- శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి
- ఐదేళ్లు రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన
- బండిఆత్మకూరు మండలంలో రూ.3.73 కోట్లతో అభివృద్ధి పనులు


లింగాపురంలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బుడ్డా


మహిళలతో సమస్యలు అడుగుతున్న ఎమ్మెల్యే బుడ్డా

**బండిఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని గ్రామాల సుస్థిర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మంగళవారం బండి ఆత్మకూరు మండలంలో ఆయన పర్యటించారు. ముందుగా నారాయణపురం గ్రామంలో రూ.18 లక్షలు వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్లు నిర్మాణానికి భూమి పూజ చేశారు. రూ.1 కోటి రూపాయలతో లింగాపురం గ్రామంలో, రూ.25 లక్షలు రూపాయలతో ఈర్నపాడు గ్రామంలో, రూ.25 లక్షల రూపాయలతో బి కోడూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్లు నిర్మాణానికి భూమిపూజ చేశారు.అనంతరం బి కోడూరు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత వంద రోజుల్లోనే సంక్షేమ పథకాలతో ప్రజలకు చేరువైందన్నారు. పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు పేరిట గ్రామాలలో అంతర్గత రోడ్లు ఏర్పాటు ద్వారా గ్రామాల అభివృద్ధికి తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం చేసే సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక ఇష్టానుసారంగా వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బండి ఆత్మకూరు మండలంలో మూడు పాయింట్ 73 బండి ఆత్మకూరు మండలంలో రూ.3.73 కోట్ల రూపాయలతో అంతర్గత సీసీ రోడ్లు నిర్మిస్తున్నామని నియోజకవర్గంలో రూ 20 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దస్తగిరి టిడిపి మండల అధ్యక్షుడు నందిపాటి నరసింహారెడ్డి, ఆర్డబ్ల్యూయస్ ఏ ఈ లక్ష్మీనరసింహ, ఏపీవో వసుధ, ఏ ఓ స్వాతి, పంచాయతీరాజ్ ఏ ఈ వెంకటరాముడు,టిడిపి నాయకులు కంచర్ల సురేష్ రెడ్డి పాలాశంకర్, భరద్వాజ్ శర్మ , లింగాపురం టిడిపి నాయకులు హేమ సుందర్ రెడ్డి,షఫీ,పరశురామ్,బాబు,నంద్యాల కృష్ణారెడ్డి,అన్నెం శంకర్ రెడ్డి, సిద్ధం ప్రతాపరెడ్డి పిట్టెం రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### ధర్మవరం సుబ్బారెడిని కలిసిన

# టిఎస్ఎస్‌డిసిఎల్ ఛైర్మెన్ అన్వేష్‌రెడ్డి

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డిని మంగళవారం తెలంగాణ రాష్ట్ర సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ సుంకేట అన్వేష్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇరు రాష్ట్రాల సీడ్స్ డెవలప్‌మెంట్


ధర్మవరం సుబ్బారెడ్డిని కలిసిన అన్వేష్‌రెడ్డి

కార్పోరేషన్ లిమిటెడ్ పలు విషయాలపై సమావేశం నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపి సీడ్స్ ఎండి డిల్లి రావు(ఐఏఎస్), సంబందిత రెండు రాష్ట్రాల అధికారులు పాల్గొన్నారు.